teluguislam.net

بسم الله الرحمن الرحيم

# తొలిపలుకులు

పొగడ్తలన్నీ సర్వలోకాల అధిపతియైన అల్లాహ్ కే చెందును. ఆయన అంతిమ ప్రవక్తయైన ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) గారు మరియు ఆయన బాటన నడిచిన పుణ్యాత్ములపై అల్లాహ్ కారుణ్యం వర్షించుగాక, ఆమీన్...

మనందరికి తెలిసినట్లు ఇస్లాం (విధేయత) మాత్రమే అల్లాహ్ వద్ద స్వీకరించదగిన ధర్మము, ఇది అల్లాహ్ ఆరాధన మరియు ప్రవక్త ముహమ్మద్ (స) గారి పద్ధతిని (సున్నత్) అనుసరించడం ద్వారా పూర్తవుతుంది. ఈ విషయాన్ని దివ్యఖుర్ఆను మరియు స్వయంగా ప్రవక్తగారి కంటే బాగా ఎవరూ బోధించలేరన్నది వాస్తవం. ఈ చిన్న పాఠం మనం ఎంత త్వరగా తెలుసుకుంటే అంత మంచిది.

ఈ వాస్తవ్యాన్ని జనాలకు నచ్చ చెప్పేందుకు తన జీవితాన్ని ధారపోసిన గొప్పపండితుల్లో సౌదీ అరబియాకు చెందిన షేక్ బిన్ బాజ్ గారు (మరణం 1420 హిజ్రి) ఒకరు

అల్లాహ్ ఆయన ఆత్మకు శాంతి కలిగించుగాక ! ఆమీన్ ఆయన ఓ గొప్ప మేధావి, ధార్మిక పండితుడు మరియు ఇస్లామియ చట్టానికి అనుగుణంగా జీవితం చాలించిన మహా మనిషి తన రచనల ద్వారా ప్రసంగాల ద్వారా అలోచన ప్రక్రియ ద్వారా ఇస్లాంకు సేవలందించిన మహనీయుడు నేటికి కోట్లాది మందికి మార్గదర్శకత్వం వహిస్తున్న దార్శనికుడు.

ఆయన వ్రాసిన ఈ చిరు పుస్తకాన్ని తెలుగు పాఠకులకు సమర్పించడానికి మేము చేస్తున్న ఈ కృషిని అల్లాహ్ స్వీకరించుగాక మరియు మనందరికి ఈ పుస్తకం ద్వారా సన్మార్గం చూపుగాక ! ఆమీన్ ...

–హాఫిజ్ ముహమ్మద్ అబ్దుర్ రవూఫ్ ఉమరి